


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 24 నవంబర్ 2025 పేజీలు 8

# భగవాన్ శ్రీ సత్యసాయి.. నిత్య సేవా స్ఫూర్తి..



- శ్రీ సత్యసాయి చూపిన మార్గం యువత భవితకు వెలుగు పథం
- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు శ్రీ సత్యసాయి చూపిన మార్గం ముఖ్యం
- విద్యార్థులు విలువలతో కూడిన విద్యను సముపార్జించాలి
- అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు మార్గంలో పయనించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- విజయవాడలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

**విజయవాడ బ్యూరో, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అందించిన స్ఫూర్తి.. తరతరాలకు సేవా దీప్తి అని, ఆయన నడచిన మార్గం, ప్రేమ తత్వానికి, సేవా భావనకు వారధి అని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఆదివారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వివిధ శాఖల అధికారులు, శ్రీ సత్యసాయి సేవా సమితుల సభ్యులు తదితరులతో కలిసి శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూల మాలలు అలంకరించారు. విశ్వశాంతి, సౌభాగ్యం, మానవాళి సుఖసంతోషాల కోసం పరితపించిన భగవాన్ సేవలను స్మరించుకున్నారు. శ్రీ సత్యసాయి సేవా సమితి సారథ్యంలోని ఆధ్యాత్మిక. సేవా, విద్యా విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను విజయవాడ సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు వివరించారు. భజనల కార్యక్రమాల ఆధ్యాత్మిక పరిమళాలతో ప్రాంగణం శోభిల్లగా శ్రీ సత్యసాయి వాక్కులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వారి మార్గనిర్దేశనంతో శ్రీ సత్యసాయిబాబా శతజయంతిని పండగలా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇదో గొప్ప కార్యక్రమమని.. సమాజంలోని సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి శ్రీ సత్యసాయి గొప్ప ఆలోచనలు చేసి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఆయన సేవా స్ఫూర్తి తరంగాలు నేడు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే గొప్ప భావనలు ముఖ్యంగా ఈ తరానికి

మిగతా 2లో



## సత్యసాయి బాబా బోధనలు, సేవలు

# అనుసరణీయం

- మంత్రి కొల్లు రవీంద్ర
- నగరంలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి జిల్లా స్థాయి వేడుకలు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు

వివరాలు 2లో

## లారీలు రావడం లేదంటూ

# రైతుల ఆవేదన

- ధాన్యం విక్రయాలు చేస్తున్న రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే
- సోమవారం నాటికి సమస్య పరిష్కారం అవుతుందంటూ ఎమ్మెల్యే సమాధానం



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలో వరి కోతలు కోసి ధాన్యం విక్రయిస్తున్న రైతులతో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కొద్దిసేపు ముచ్చటించారు. అక్కడ ఉన్న ధాన్యం రాశులను

మిగతా 2లో...

# భగవాన్ శ్రీ సత్యసాయి.. నిత్య సేవా స్ఫూర్తి..







(మొదటిపేజీ తరువాయి)

చాలా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు విలువలను పెంపొందించుకుంటూ ముందడుగు వేయాలని.. శ్రీ సత్యసాయి వాక్కులను సమగ్ర అభివృద్ధికి



మార్గాలుగా చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు శ్రీ సత్యసాయి చూపిన విలువల మార్గం, ఆశయాలు, ఆదర్శాలు, ఆలోచనలు కీలకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవ సమితి సభ్యులు సీహెచ్ సాయిగీత, ఝాన్సీ, విజయలక్ష్మి, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

**సీతారాంపురంలోని శ్రీ సత్యసాయి మందిరంలో...**



ఆదివారం విజయవాడ, సీతారాంపురంలోని శ్రీ సత్యసాయి మందిరంలో జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి చిత్రపటానికి పూల మాలలు అలంకరించి,



భగవాన్ మానవాళి శ్రేయస్సుకు చేసిన సేవలను స్మరించుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు స్వయంగా కలెక్టర్ లక్ష్మీశ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు. శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లారీలు రావడం లేదంటూ రైతుల ఆవేదన

(మొదటిపేజీ తరువాయి)



ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు లారీలు కొరత ఉందని ధాన్యం సంచుల్లో నింపి ఉంచినా లారీలు రావడంలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం మిల్లుల వద్ద ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉన్న కారణంగా అన్ లోడింగ్ విషయంలో సమస్యలు ఉన్నాయని, సోమవారం నాటికి సమస్యలు పూర్తిగా తొలిగిపోతాయని తెలిపారు. పామర్రు మండలానికి 20 లారీలు వచ్చేలా ఏర్పాట్లు చేశామని రైతులకు తెలిపారు. అంతేకాక రైతులకు ఇబ్బంది లేకుండా ఇతర జిల్లాలకు కూడా ధాన్యం సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలను అధికార యంత్రాంగం చేపట్టిందన్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఈ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. మీరు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యంను ఆరబెట్టి తేమశాతం తగ్గించుకుంటే మంచి గిట్టుబాటు ధర వస్తుందని సూచించారు. రైతులతో పాటు ధాన్యాన్ని గోనె సంచుల్లో నింపి రైతులను ఉత్తేజపరిచారు. ధాన్యం కొనుగోలు, తేమశాతం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే "రైతు సేవ కేంద్రంను" సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు చాట రమేష్ లతోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా బోధనలు, సేవలు అనుసరణీయం

**మంత్రి కొల్లు రవీంద్ర**

**నగరంలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి జిల్లా స్థాయి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కారణజన్ముడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రపంచానికే అనుసరణీయమని, ఆయన సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు నగరంలో ఈడేపల్లిలోని సత్యసాయి సేవా మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి జిల్లా స్థాయి వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ముఖ్య అతిథిలుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సత్య సాయిబాబా చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించారు. అనంతరం అతిథులు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రత్యక్ష దైవం అని పేర్కొంటూ, తన ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచానికి సత్య సందేశాన్ని అందించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. సాటి మనిషికి సేవ చేయడమే జీవిత పరమావధి అని చాటి చెప్పి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. నీటి వనరులు లేని అనంతపురం జిల్లాలో తాగునీటి వసతి కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మచిలీపట్నం సాయి సేవా మందిరం సమాజానికి అనేక సేవలు అందిస్తోందని అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర పండుగుగా నిర్వహించడం గొప్ప నిర్ణయం అని సంతోషం వ్యక్తం చేశారు. బాబా తన ఆధ్యాత్మిక బోధనల



ద్వారా సమాజానికి శాంతి సందేశాన్ని అందించి ప్రపంచ శాంతికి కృషి చేశారని కొనియాడారు. అనంత పురం జిల్లాలో సత్య సాయి బాబా ట్రస్టు ద్వారా సమాజానికి ఎన్నో గొప్ప సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని, నేటి తరానికి అవి ఆదర్శనీయమన్నారు. మనిషి ఎంత సంపాదించిన ప్రశాంతత అనేది ఎంతో అవసరమని, అది సమాజ సేవ చేయడం ద్వారా సిద్ధిస్తుందని అన్నారు. మచిలీపట్నం సాయి సేవా సమితి ఎన్నో సేవలు అందించటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ సత్యసాయి బాబా అంటే సాటి వారికి సేవ చేయడం అని చాటి చెప్పారని, విద్యకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యను ప్రోత్సహించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో లహరి, వర్షిత, జాహ్నవి, హరిణి తదితర చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని, మంత్రముగ్ధులను చేశారు. తొలుత కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి బృందం భజనలు, భక్తి కీర్తనలు గానం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పి ఆంజనేయులు బాబా జీవిత విశేషాలు, మచిలీపట్నం సేవా సమితి సమాజానికి అందిస్తున్న వివిధ సేవలను సబికులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ, కేఆర్ఆర్సి ఎస్ డి సి శ్రీదేవి, ఏఎస్పీ బి సత్యనారాయణ, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కే రాంజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తహసిల్దారులు నాగభూషణం, హరనాథ్, సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుంది



**గన్నవరం, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుందని సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాత బ్బాయి అన్నారు. గన్నవరం మండల కేంద్రంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో సిఐటియు గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యం లో లేబర్ కోడ్ ల నోటి ఫికేషన్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాతబ్బా యి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఈ కోడ్ ల వల్ల కార్మికుల సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని, ప్రభుత్వం నోటిపై చేసిన లేబర్ కోడులు ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ ప్రతిపాదనలను ప్రారంభం నుంచి సిఐటియు వ్యతిరేకించాయని అయినా కేంద్రం మొండిగా ముందుకు వెళ్లి 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుంది అని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక సంఘాల విజ్ఞప్తులను, నిరసనలను, సమ్మెలను పట్టించుకోకుండా కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముందు తమకు అనుకూలమైన వారితో సమావేశమై లేబర్ కోడ్ లను యజమానులకు అనుకూలంగా, కార్మికులకు ప్రతికూలంగా మార్చారని విమర్శించారు. ఇది తిరోగమన చర్య అని కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను ఖండిస్తున్నామని అన్నారు. కార్మక సంఘాలు చేసే ప్రతి పోరాటానికి వ్యవసాయ కార్మక సంఘం తోడుగా ఉంటుంది అని అన్నారు. శ్రామికులపై దాడిని ప్రతిఘటించాలని, కార్మికులంతా కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు మాట్లాడి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజార్ ముఠా, గ్రామ పంచాయతీ, బిల్డింగ్, హాకర్స్ యూనియన్ నాయకులు

# అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకించాలి

**గన్నవరం, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** అమెరికా ఆధిపత్య ధోరణి ని వ్యతిరే కించాలి అని సిపిఎం గన్నవరం మండల పార్టీ కార్యదర్శి మల్లంపల్లి ఆంజనే యులు అన్నారు. మండలంలోని మర్లపాలెం గ్రామంలో ఆదివారం నిర్వహిం చిన కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంతో సహా అనేక దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అలాంటి ట్రంప్ నిర్ణయాలను ప్రతిఘటించవలసిన భారత ప్రభుత్వం ట్రంప్ అడుగులకు మడుగులు ఒత్తుతూ లొంగుబాటు విధానం ప్రదర్శిస్తుందని ఈ ప్రభావంతో భారత వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన విమర్శించారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లోని ఆక్వా, చేపలు లాంటి సముద్ర ఉత్పత్తులతో పాటు వ్యవసాయ రంగంపై ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది అని ఇది దేశ ఆర్థిక వ్యవస్థ నష్టం జరిగే ప్రమాదం ఉందని, ఇప్పటికే కొంత నష్టం సంభవించిందని ఆంజనేయులు అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి, అమెరికా విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఒత్తిడి



చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, మిరపా నాగేశ్వరావు, బాబావాలి జాస్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## దూరపు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న భూసక టిప్పర్, రెండు టాక్టర్లు స్వాధీనం

**నాగాయలంక నవంబర్/23 మేజర్ న్యూస్ :** ఎటువంటి అనుమతులు లేకుండా దూరప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న ఏపీ 16 టీ.ఎస్ 6570 నెంబర్ గా గల టిప్పర్ స్వాధీనం కేసు నమోదు చేశారు. అక్రమ బుసక రవాణాపై నాగాయలంక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కలిదిండి రాజేష్ కు రాబడిన సమాచారం మేరకు ఏటి మొగ గ్రామంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం నాగప్రసాద్ జి సుబ్రహ్మణ్యం తో కలిసి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్స్ రెండిటిని, దూరప్రాంతాలకు సర్ప్లై అవుతున్న ఏపీ 16 టి ఎస్ 6570 ( టిప్పర్ )మరియు అక్రమము గా బూస కను తీసుకుని వెళ్ళుచున్న ఏపీ 39 యుఈ 4584 మరొక ట్రాక్టర్ ఒక్క పట్ల వారి పాలెం గ్రామానికి చెందిన మద్ది గంటయ్య నామ కరణముగా రాయబడిన ట్రాక్టర్ నెంబర్ 9546 గాగల బండ్లను వెంబడించక వాటిని నడుపుతున్న డ్రైవర్లు వాహనములు, వేగముగా వెంబడించి పట్టుకొనుటకు ప్రయత్నించగా, వారిని పట్టుకుని మీ వద్ద మైనింగ్ పర్మిషన్,లైసెన్స్, అనుమతులు ఉన్నవి లేనివి తెలియజేయమని కోరినారు అంతట వాహనము నడిపే డ్రైవర్లు మాకు ఏమియు తెలియదు మేము యజమానులు ఏమి చెబితే అది చేస్తామని తెలియపరిచినారు వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కలిదిండి రాజేష్, వారి సిబ్బందితో కలిసి యజమానులను సంప్రదించగా వారు ఎటువంటి సమాధానం తెలియపరచలేదు. వెంటనే అక్రమ రవాణాకు పాల్పడుతున్న






బుసక టిప్పర్, రెండు ట్రాక్టర్లను సిబ్బంది సహాయముతో అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు వాహన డ్రైవర్లతోటి వారి వాహనములను స్టేషన్ సిబ్బంది వెంట పెట్టుకొని నాగాయలంక పోలీస్ స్టేషన్ కి ఆవరణలోకి తీసుకొని వచ్చి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపైన వాహనముల పైన కేసు నమోదు చేసినారు.సమాచార నిమిత్తం మైనింగ్ అధికారులకు, సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్ ఆవరణలో మైనింగ్ శాఖ అధికారులకు స్వాధీన పరుచుటకు సిద్ధంగా ఉంచి ఉన్నారు.

# కోడిపందాల శిబిరాలపై దాడులు



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలో ని గోపాలపురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై ఏ కొండూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మిడు, సిబ్బంది బాబురావు, ప్రేమ్ కుమార్, కే తిరుపతయ్య శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. జూదాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులు, రెండు కోళ్లను రూ. 4,810/- నగదు ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో జూదాలు, కోడిపందాలు, పేకాట నిర్వహిస్తున్న వారిపై వరుస దాడులు చేస్తున్న ఏ కొండూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మిడు ను, వారి సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత అధికారుల సూచనల మేరకు మండలం లోని అన్ని గ్రామాలలోని ప్రజలు సైబర్ నేరాలు, రోడ్ యాక్సిడెంట్లు, పోక్సో కేసులు పైన అవగాహన కలిగి ఉండాలని, వర్గ తగాదాలు, పాత కక్షలు వంటివి పునరావృతం కాకుండా ప్రజలు ప్రశాంత వాతావరణం లో జీవనాన్ని కొనసాగించాలని విస్తృత ప్రచారాన్ని మైక్ ప్రచారం చేయించారు.

## నాంచారయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో దోనె నాంచారయ్య ఇటీవల మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారి గృహానకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు 5,000ల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుమార్ రాజా చేతుల మీదుగా నాంచారయ్య కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్య క్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గాయపడిన అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని చాగంటిపాడు గ్రామం లో బందెల అశోక్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి గృహమునకు వెళ్ళి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యర్రంశెట్టి కన్నారావు మృతదేహానికి పార్టీ కండువా కప్పిన టీడీపీ శ్రేణులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ యర్రంశెట్టి కన్నారావు మృతదేహానికి తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పార్టీ కార్యదర్శి దూరు బాలకృష్ణ, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కర్రెడ్ల వెంకట నారాయణ, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ఒరుగు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బి టి ఎస్ శ్రీను, కర్రెడ్ల ఆంజనేయులు,మైలవరం ఎస్ సి సెల్ అధ్యక్షుడు కోట బెనర్జీ,పులిపాటి శ్రీను, తదితరులు పార్టీ కండువా కప్పి, అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## నేడు వికాసకేంద్రంలో ఉచితంగా బీఎండీ పరీక్షలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** 50 సంవత్సరాలు దాటిన వారిలో వచ్చే అస్టియో పోరోసిస్ (ఎము కల బలహీనత) వ్యాధిని గుర్తించేందుకు బోన్ మినరల్స్ డెన్సిటీ(బీఎండీ) పరీక్షలు సోమవారం చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఉచితంగా నిర్వహించనున్నట్లు సీఆర్ ట్రస్ట్ ప్రతినిధి అద్దాడ ప్రసాద్బాబు తెలిపారు. ఫోర్ట్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగం టన్నర వరకూ ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా 50ఏళ్ళు పైబడిన వారికి విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కనుమూరు గ్రామంలో మురుగుడు క్రాంతి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా స్వయంగా వారి గృహానికి వెళ్లి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును ఆయన స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దగ్గుబాటి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం మార్కెట్ యార్డ్‌లో..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల సందర్భంగా 100వ రోజు మచిలీపట్నం మార్కెట్ యార్డ్‌లో బాబా ఫోటోకి పూలమాలవేసి వేసిన మచిలీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం శ్రీ సత్య సాయి జ్ఞాన మందిరంలో..



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ సత్య సాయి జ్ఞాన మందిరంలో ఆదివారం సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవ వేడుకలు రెడ్డిగూడెం శ్రీ సత్య సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి భజన కార్యక్రమం తరువాత పంచామృతాలతో అభిషేకం 400 మందికి అన్నప్రసాద కార్యక్రమం, 170 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గూడవల్లి చక్రధర్ రావు, కన్వీనర్ నందిగాం శ్రీనివాసరావు, లేడీ కన్వీనర్ చిన్నం జ్యోతి, లావణ్య. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ఏ.కొండూరు సూఫీ సేవాసదన కార్యాలయంలో..



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** సూఫీ సేవాసదన కార్యాలయంలో శనివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం నిర్వహించారు. సూఫీ సేవ సదన్ కార్యాలయంలో శ్రీశ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. శతజయంతి కేక్ కట్ చేసి వృద్ధాశ్రయంలో ఫుడ్ అండ్ ఫ్రూట్స్ పంచి పంచిపెట్టారు. మహనీయులు చేసిన సేవ గుర్తు చేసుకుంటూ సత్య సాయి బాబా అడుగుజాడల్లో మనమందరం నడవాలని సూఫీ సేవా సదన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ అన్నారు. సేవా మార్గంలో మనమందరం ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ దామోదర్ గుప్తా, ఎండి రెహమాన్, ఎస్ఎంఎస్ దాని, మొహమ్మద్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయంలో...



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు, పోలీస్ అధికారులతో కలిసి సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ సత్యసాయి బాబా బోధనలు సమాజంలో శాంతి, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించాయని అన్నారు. పోలీసు వృత్తి ప్రజాసేవ అని గుర్తుచేస్తూ, అందరి కోసం ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవ అనే సాయిబాబా సందేశాలను ప్రతిరోజు పనిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీసు అధికారులకు సిబ్బందికి మిఠాయిలు అందజేశారు.



# ఘనంగా సత్యసాయిబాబా శత వర్ష జన్మదిన వేడుకలు

## దివిసీమ ఆత్మబంధువు సత్యసాయిబాబా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ఆత్మబంధువు సత్యసాయి బాబా అని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక వంతెన సెంటరులో పుట్టపర్తి సత్యసాయి బాబా శత వర్ష జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ మండలివిగ్రహాం వద్ద ఏర్పాటుచేసిన సత్య సాయిబాబా చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణారావు విగ్రహానికి ఘంటసాల మండలం వేములపల్లి గ్రామం నుంచి తెలుగు యువత నాయకులు పాటిబండ్ల నరేష్, గ్రామ టీడీపీ కార్యదర్శి మాతంగి సతీష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1977 దివిసీమ ఉప్పెన తుఫాన్ మానవ జీవితాన్ని శవాల గుట్టలుగా మార్చిన భయానక వాతావరణంలో బతుకు అడుగడుగునా తడబడే పరిస్థితిలో ముందుకు వచ్చి నిలిచిన మానవతా మూర్తుల్లో సత్య సాయి సేవాదళం పాత్ర మరువలేనిదన్నారు. నవంబర్ 19న ఉప్పెన వచ్చిన విషయాన్ని తెలుసుకున్న సత్యసాయిబాబా నవంబర్ 20 – 23 తేదీల్లో తన జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సత్య సాయి సేవా సంస్థల అఖిల భారత సమావేశాన్ని మానుకుని దివిసీమ విపత్తులో సజీవులకు సేవలు అందించటం అందరి ధర్మం అని పిలుపునిచ్చి, తన సేవా దళంతో దివిసీమకు వచ్చి సేవలు చేసిన సేవామూర్తి సత్యసాయి అని తెలిపారు. మాజేరు, గుండుపాలెం, బర్రంకుల గ్రామాల్లో సత్యసాయి సేవాదళం సభ్యులు సేవలు చేశారన్నారు. బర్రంకుల శిబిరంలో ప్రతిరోజూ ఏడు గ్రామాలకు చెందిన 1,500 మందికి అన్నపానీయాలు అందించారని తెలిపారు. అడవుల దీవిలో తాత్కాలిక షెడ్డులు వేసి ఐదు వేల మందికి ఆశ్రమం, భోజనం, వైద్యం అందించారని తెలిపారు. సముద్రతీర గ్రామాల్లో కలరా తదితర వ్యాధులు వ్యాపించకుండా టీకాలు వేయించటంతో పాటు, సొర్లగొందిలో వెయ్యి మందికి భోజనాలు, పిల్లలకు పాలు ఇచ్చేవారన్నారు. మూలపాలెం, దిండి గ్రామాల్లోను సేవాదళం సభ్యులు సేవలు చేశారని తెలిపారు. బాధితుల ఆకలి, ఆరోగ్య సమస్యలు తీర్చటంతో పాటు నూతన వస్త్రాలు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారని తెలిపారు. బర్రంకుల ఎస్సీ కాలనీలో యుద్ధప్రాతిపదికన నెల రోజుల్లో అరవై ఇళ్ళు నిర్మించి డిసెంబర్ 22వ తేదీ ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో సామాజిక రక్షిత భవనం కూడా నిర్మించినట్లు తెలిపారు. సత్యసాయి సేవాగుణ పరిమళాలతో ఉప్పెన బాధితులకు ఉపశమనం కలిగిందన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. సత్యసాయిబాబాతో మండలి వెంకట కృష్ణారావుకు ఉన్న అనుబంధం, బాబాతో తనకున్న పరిచయం ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. బాబా దయార్ద్ర హృదయం గురించి వివరించారు. కార్యక్రమంలో యువ నాయకుడు మండలి వెంకట్రామ్, సత్య సాయిబాబా సేవా సమితి ప్రతినిధులు రుషికేశ్వర్, సనకా నాగ మునేశ్వరరావు, బావిశెట్టి లక్ష్మణరావు, అరవా రామ్మోహనరావు, రఘువీర్, పార్వతి, లక్ష్మి, వేములపల్లి గ్రామం నుంచి టీడీపీ నాయకులు కొడాలి నాగరాజు, గోపి, కైలా మహేష్, దాసి మహేష్, కైలా వెంకటేశ్వరరావు సత్య సాయి, కృష్ణారావు విగ్రహానికి నివాళులు అర్పించారు.

# శ్రీ సత్య సాయి బాబా జయంతి సందర్భంగా ఘన నివాళులు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు జయంతి వేడుకలలో పాల్గొని శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయని, ఆయన దైవత్వాన్ని చాటిన మానవ సేవా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని, విద్య, వైద్యం, తాగునీరు వంటి రంగాలలో సాయి ట్రస్ట్ ద్వారా కోట్లాది మంది భక్తులకు సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వియంసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసత్యసాయి శతజయంతి వేడుకలు





**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెండో వార్డులో శ్రీసత్యసాయి మందిరం వద్ద శతజయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించామని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సమయపాలన ముత్యాలరావు తెలిపారు. ఈ మేరకు సత్యసాయి మందిరం వద్ద ఆదివారం ఉదయం వేకువ జాము నుంచే శ్రీసత్యసాయికి ఓంకారం సుప్రభాతం, రుద్రాభిషేకం, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం సమితి వద్ద ఏర్పాటు చేసిన భారీ స్వామి అన్న ప్రసాదాల పంపిణీలో పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం స్వామి వారికి ఊయాల సేవ, పవళింపు సేవ, మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ముత్యాలరావు మాట్లాడుతూ స్వామి వారి సందేశాన్ని అందిపుచ్చుకుని సేవాదళ సభ్యులు, సమితి సభ్యులు, మహిళలు, పురుషులు పెడన పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో వైద్య సేవలు, విద్యారంగం అభివృద్ధి చెందడానికి బాల వికాస్ సెంటర్లు, వృద్ధులకు, నిరుపేదలకు అమృత కలశ పంపిణీ వంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం










**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నిరుపేదలైన మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విజయవాడ రాయల్ ట్రస్ట్ సేవలు సేవలు అభినందనీయమని, ప్రతిభావం తులైన విద్యార్థులకు బొండాడ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక గాంధీక్షేత్రంలో బొండాడ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు ఆర్థిక సహకారంతో రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షిక స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికి విద్యార్థులకు రూ.కోటి సహాయం చేయటం, మరో రూ.30 లక్షలు సహాయం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించటం ముదావహం అన్నారు. విద్య, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతలతో జీవితంలో సామాన్య స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకుని ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న బొండాడ రాఘవేంద్రరావును స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

సేవామూర్తిగా సామాజిక సేవ చేసేందుకు ముందుకు వచ్చి బొండాడ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేపట్టిన రాఘవేంద్రరావు సతీమణి బొండాడ నీలిమ అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా బొండాడ ఫౌండేషన్ చైర్ పర్సన్ బొండాడ నీలిమ మాట్లాడుతూ పేదవానిగా పుట్టడం తప్పు కాదని పేదవానిగా మరణించడం తప్పు అని క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదగగలమని అన్నారు., దీనికి నిదర్శనమే బొండాడ ఫౌండేషన్ స్థాపకులు ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావు అని, నిరుపేద కుటుంబం నుంచి అకుంఠిత దీక్షతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నేడు ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్నత శిఖరాలను చేరుకున్నారని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.

అనంతరం ట్రస్ట్ చైర్ పర్సన్ బొండాడ నీలిమ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా నియోజకవర్గంలోని 82 మంది కళాశాల విద్యార్థులకు రూ.ఆరు లక్షలు స్కాలర్ షిప్ అందచేశారు. రాయల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ సీతాలం రాంబాబు, కార్యదర్శి తోట పద్మనాభరావు, కోశాధికారి అంకం రామసాయి ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కోసూరి బాల బాలాజీ, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, బొండాడ రాఘవేంద్రరావు తనయుడు జితిన్ చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు బొండాడ ఫౌండేషన్ సహకారంతో ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ డాక్టర్ వంగర శేషగిరి రూ.25వేలు విలువ కలిగిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఆరోగ్య భారతి ప్రతినిధులు గుడిసేవ విష్ణుప్రసాద్,తుంగల వెంకటగిరిలకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, బొండాడ నీలిమ అందచేశారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చంద్రబాబు పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 32మందికి రూ.18,69,564లు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి నుంచి సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం కోరుతూ పేదల సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఒక్క అవనిగడ్డ నియోజకవర్గంలోనే అత్యధికముగా 811మందికి రూ.6,42,23,757లు సహాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకుడు మండలి వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కూచిపూడి ఎస్సై



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు సర్కిల్ పరిధిలోని కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.శిరీష మర్యాదపూర్వకంగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను కలిశారు. ఆదివారం సాయంత్రం పామర్రులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్ రాజాను కలసి పుష్పగుచ్ఛం అందించారు. సక్రమంగా విధులను నిర్వహించడం ద్వారా మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు సూచించారు. ఎమ్మెల్యే తో పాటు పార్టీ కార్యాలయంలో ఉన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావును కూడా ఎస్ఐ శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీతాయలంకలో ఉచిత వైద్య శిబిరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** పంచాయతీ పరిధిలోని సీతాయలంక గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గ్రామానికి చెందిన మేడికొండ సుబ్రహ్మణ్యం, సుభాషిని దంపతుల కుమార్తె మేడికొండ శ్రావ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ సర్జన్ డాక్టర్ ఎం శ్రావణ్ కుమార్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేశ్వరరావు, డెంటల్ వైద్యులు డాక్టర్ శైలజ, ఇఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ సమీరా, అనిస్థీషియా డాక్టర్లు కిరణ్, డాక్టర్ సంగీతరావు, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ విశ్వశాంతి, డాక్టర్ జిష్ణు మెహర్, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ శ్రావణి, తదితరులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుస్సా కోటేశ్వరరావు, తెనాలి. భగవంతు రావు (బాబుజి), నాదెళ్ల వెంకటరాజా (జేమ్స్) తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఫారూఖ్ షబ్లీకు అల్తాఫ్ బాబా శుభాకాంక్షలు

### ఉర్దూ అకాడమీ చైర్మెన్‌గా నియామకమైన ఫారూఖ్ షబ్లీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఉర్దూ అకాడమీ చైర్మెన్ గా నియామకమైన మొహమ్మద్ ఫారుక్ షబ్లీకు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు ఫారుక్ షబ్లీ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా, గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ మైనార్టీ సమాజం సంక్షేమానికి ఫారుక్ షబ్లీ ముస్లిం హక్కుల పోరాట సమితి అనే సంస్థను స్థాపించి ఎన్నో సేవలు అందించారని... ఆయనకు పదవి రావడంతో ఎంతో సంతోషకరమని అల్తాఫ్ బాబా తెలిపారు. ఉర్దూ భాషాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఫారుక్ షబ్లీ ను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ సుభాని, తబ్రేజ్, కుమార్, షేక్ బాషా, షేక్ అబ్దుల్ హఫీజ్ ఖాద్రి, పామర్తి రాంబాబు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు



**విజయవాడ, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి శ్రీ సత్యసాయి చిత్రపటానికి పూల మాలలు అలంకరించి విశ్వశాంతి, సౌభాగ్యం, మానవాళి సుఖసంతోషాల కోసం పరితపించిన ప్రేమ వారధిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మానవతా విలువల పరిమళాలను నలుదిశలా వ్యాపింపజేసిన స్ఫూర్తి సారథి శ్రీ సత్యసాయి అని పేర్కొన్నారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి ఎనలేని సేవ చేసిన శ్రీ సత్యసాయిబాబా అందించిన స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలన్నారు. సేవా మార్గంలో పయనిస్తూ భావితరాలకు మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాగంటిపాడు గ్రామంలో ఆదివారం జరిగిన నిమ్మకూరు కోటేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి కోటేశ్వరరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ వాస్తవ్యులు కొట్టే బాలు, విజయలక్ష్మి దంపతుల ప్రథమ కుమారుని వివాహ వేడుకల్లో గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. గొల్లపూడిలోని పద్మావతి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులు రవి సాయినాథ్, నీలిమలను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జంపాల



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పువ్వాడ వారి వివాహ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. పువ్వాడ అప్పారావు కుమార్తె వివాహ వేడుకల్లో ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సీపీ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరైన జంపాల సీతారామయ్య, నూతన వధూవరులను ప్రజ్ఞ వెంకటకృష్ణ రావు,,లకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వారికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), స్థానిక నాయకులు పార్టీ నేతలు, పాల్గొన్నారు.



## దివిసీమ గాంధీ మండలికి ముస్లిం సంఘాలు ఘన నివాళి

**కోడూరు మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు కి ముస్లిం సంఘాలు ఆదివారం ఘన నివాళులర్పించారు. షేక్ సన్నాని భాష, ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ ముందుగా కృష్ణారావుకి జోహార్లు అర్పించి కృష్ణారావు దివ్యసేనకి మరుపురాని సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పోతబోయిన కరుణ్ కుమార్, కోడూరు టౌన్ జనసేన పార్టీ ప్రెసిడెంట్ కోట రాంబాబు, మాజీ కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, కోడూరు నీటి సంఘాల వైస్ చైర్మన్ బచ్చు పూర్ణచంద్రరావు, పోతబోయిన సీతారత్నం సాయిబాబు, లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ చైర్మన్ కోట సుబ్బారావు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, బచ్చు వెంకటేష్,కడవకోల్లు శ్రీనివాసరావు, జరుగు పోతురాజు, పెద్ది బాబురావు, బడే కృష్ణ, కోనపురెడ్డి చిరంజీవి,, కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సిఆర్‌పి నాగపండు కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఏ కొండూరు,మేజర్ న్యూస్ :** ఎ.కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామానికి చెందిన సి ఆర్ పి గుగులోతు నాగ పండు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆదివారం తిరువూరు ఏఎంసి మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి నాగ పండు కుటుంబ సభ్యులకు 10,వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ సి ఆర్ పి నాగ పండు మృతి విద్యారంగానికి తీరని లోటన్నారు.నాగ పండు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానన్నారు. కుమ్మరికుంట్ల గ్రామం నాయకులు,పెద్దలు కూడా నాగ పండు కుటుంబాన్ని పరామర్శించి తాము కూడా అండగా ఉంటామన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, మేజర్ న్యూస్ :** నవంబర్ 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు



**నాగాయలంక నవంబర్ 23 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో షిర్డీ సాయిబాబా దేవస్థాన సన్నిధిలో గల మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి మల్లికార్జున్ (చిన్న బాబు) మర్రిపాలెం గ్రామ మాజీ ప్రెసిడెంట్ బండ్రెడ్డి బోసు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పేర్లంక గ్రామానికి చెందిన ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహానికి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా నాయకురాలు కోటేశ్వరమ్మ మాట్లాడుతూ తెలుగు భాష అభిమాని అయిన మండలి వెంకట కృష్ణా రావు సేవలు ఎనలేవీ అని తెలుగు భాషా అభిమానులు అందరిని ఒక తాటిపై తీసుకొని వచ్చుటకు చేసిన కృషి మరువు రానిదని ఆ మహానుభావుడు చేసిన కార్యక్రమాల గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి నాగాయలంక బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ రేమాలవారిపాలెం వాస్తవ్యులు పేర్ల భీమేశ్వరరావు నంగె గడ్డ వాస్తవ్యులు చందన సుబ్బారావు సబ్బినేని మహేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు మెండు లక్ష్మణరావు రేమాల బాబురావు తాడేపల్లి వెంకట పాపారావు ఈఊరి నాగార్జున తలసిల రాఘవరావు బండ్రెడ్డి హరి ముమ్మారెడ్డి సురేష్ మల్లికార్జున్ మాదివాడ అర్జున్ రావు బోగాది సతీష్ తానంకి చంటి తలశిల శివశంకర్ రిటైర్ మండల విద్యాశాఖ అధికారి తలశిల రామకృష్ణ షేక్ జానీ భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ గుడివాక శివాజీ గుడివాక శివరావు చన్నగిరి లతా మోహన్ చిట్టా శ్రీనివాసరావు మండలి వెంకట కృష్ణారావు అభిమానులు పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కనులపండువగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 23:** భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ ఊంజల సేవను చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# శ్రీకొండలమ్మ సన్నిధిలో వేలాది భక్తులు







**గుడ్లవల్లేరు నవంబరు 23 మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 10,000 మంది భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు.

# వెంకన్నను దర్శించుకున్న భక్తులు





**గుడ్లవల్లేరు నవంబరు 23 మేజర్ న్యూస్ :** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సాయంతో జరిగింది. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# 4 లేబర్ కోడ్ లాలను వెంటనే ఉపసంహరించుకోవాలి...




## కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను నోటిఫై చేసి కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ ప్రయోజనాలకు సిద్ధమైన తరుణంలో కార్మికుల ఐక్యతను చాటి చెప్పేలా ఈ నెల 26 తేదీ మంగళవారం చేపట్టనున్న నిరసన కార్యక్రమమును మచిలీపట్నంలో విజయవంతం చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడుతూ నిరసన కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని ప్రజా సంఘాలు మద్దతుగా మద్దతు ఇవ్వడమే గాక, నిరసన కార్యక్రమమునును పూర్తిస్థాయిలో విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్ లను అమలు చేస్తున్న కేంద్రం ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకునే వరకు పోరాటం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నాలుగు కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకురావడం వెనక మోడీ క్యాబినెట్ పిరికితనం బయటపడిందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల కార్యదర్శి చిరువోలు జయరావు, ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్, ఐఎఫ్టీయూసీ నాయకులు జాపర్ హుస్సేన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొడాలి శర్మ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చీకటి రాజేశ్వరరావు, మండల కార్యదర్శి బెనర్జీ, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈగల్ సైకిల్ ర్యాలీ - “డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో”



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆదివారం ఆంధ్రప్రదేశ్ “ఈగల్” (ఎలైట్ యాంటి నార్కొటెక్స్ గ్రూపు ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) విభాగాధిపతి ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ ఆకే.రవికృష ఆద్వర్యం లో “ఫిట్ ఇండియా - సండే ఆన్ సైకిల్ ర్యాలీ” లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో అనే నినాదం తో విజయవాడ లో అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, విజయవాడ సీపీ ఎస్.వి.రాజశేఖర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా, ఈగల్ చీఫ్ ఐజీపీ ఆకె.రవికృష్ణ, విజయవాడ డీసీపీ సరిత, ఈగల్ ఎస్పీ కె.ఎం. మహేశ్వర రాజు, ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా నార్త్ డివిజన్ ఎసిపి స్రవంతి రాయ్, స్థానిక అధికారులు పాల్గొన్నారు. ఏపి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈగల్ సంస్థ స్థాపించబడిందని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి సాగు నియంత్రణలోకి వచ్చిందని, కానీ వినియోగం ఇంకా కొనసాగుతుందని పేర్కొన్నారు. “డ్రగ్స్ వినియోగం ఆపేందుకు సమాజం కూడా ముందుకు రావాలని కోరారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాల్సిన బాధ్యత ఉందని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలి కోరారు. డ్రగ్స్ వల్ల జాతీయ సంపదకు నష్టం, యువత భవిష్యత్తు దెబ్బతింటుందిని, డ్రగ్స్ బారిన పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై యుద్ధభేరి మోగించిందని, డ్రగ్స్ ఉత్పత్తిని పూర్తిగా కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. డ్రగ్స్ అంతం కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటూ డ్రగ్స్ నిర్మూలన క్రమంలో పోలీసు శాఖతో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని తెలిపారు. డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను చాటుతూ ప్రజా చైతన్యం కోసం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ క్రమంలోనే సైకిల్ ర్యాలీని విజయవాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరికైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా “డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో” నినాదాన్ని అందించి సైకిల్ ర్యాలిలో పాల్గొని ఆకర్షణగా నిలిచారు.

ఈగల్ ఐజీపీ ఆకే.రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈగల్‌ను ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కట్టుబడి ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 869 హాట్‌స్పాట్‌లు గుర్తించి, అక్కడ నిఘా పెంచినట్లు తెలిపారు. యువత, సమాజం కలిసి గంజాయి-డ్రగ్స్ కు పూర్తిగా వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**ఈగల్ ప్రత్యేక ఆపరేషన్లు గురించి తెలియజేస్తూ..**

**ఆపరేషన్ చైతన్యం:** ఏపిలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడం జరిగిందని తెలిపారు. డ్రోన్ సర్వేలెన్స్, శాటిలైట్ అడ్మిషన్, కార్డన్ అండ్ సెర్చ్, అవగాహన కార్యక్రమాల ద్వారా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈగల్ కెనైన్ డాగ్ స్క్వాడ్ ద్వారా ముఖ్య ఆపరేషన్లు చేపడుతున్నట్లు వివరించారు.

**ఆపరేషన్ గరుడ..** రాష్ట్రంలోని మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, చట్టవిరుద్ధ ఔషధాల పైన కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ చర్యల వల్ల విద్యాసంస్థల 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాన్ని నిషేధించామని చెప్పారు.

**ఆపరేషన్ సేఫ్ కాంపస్ జోన్..** విద్యాసంస్థల సరిహద్దుల్లో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**ఫైనాన్సియల్ ఇన్వెస్టిగేషన్ :** ఇప్పటి వరకు 14-15 కోట్ల రూపాయల ఆస్తులు జప్తు చేసిన ట్లు తెలిపారు. పిట్ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం 1200 మందికి 1-2 సంవత్సరాల శిక్షలు విధించబడ్డాయని తెలిపారు.

**విద్యార్థులకు ఇచ్చిన ఉదాహరణ:** విశాఖపట్నం జైలులో బిటెక్ విద్యార్థి 68 కిలోల గంజాయి కేసులో 10 ఏళ్ల శిక్ష అనుభవిస్తున్న ఘటనను వివరించారు. డ్రగ్స్ మన జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తాయనే స్పష్టమైన హెచ్చరిక ఇది అని వివరిచారు. డ్రగ్ ఫ్రీ ఇండియా పై భారతదేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోది సందేశం గుర్తు చేసుకుంటూ నార్కోటెర్రరిజం లో బాగంగా డ్రగ్స్ ద్వారా వచ్చే డబ్బు ఉగ్రవాద సంస్థలకు చేరుతుందని “దేశాన్ని ప్రేమించే వారు డ్రగ్స్ తీసుకోరు” అని ఈగల్ ఐజి ఆకే.రవికృష్ణ తెలిపారు. విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం “డ్రగ్స్ వద్దు బ్రో” కార్యక్రమం ద్వారా డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించిందని తెలిపారు. డిజిపి మార్గదర్శకత్వంలో ఏఎస్ఆర్ జిల్లా లో డ్రోన్‌లు, శాటిలైట్ మ్యాపుల సహాయంతో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించారని వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో పిట్ ఎన్ డిపి ఎస్ అమలు చేసి 27 మందిని జైలుకు పంపించామని తెలిపారు. జిల్లాలో 43 డ్రోన్లు, 10,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరస్థులపై నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా మాట్లాడుతూ ఈగల్ విభాగం నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న సైకిల్ ర్యాలీ ఎంతో ప్రాముఖ్యత కలిగిందని తెలిపారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడమే కాకుండా, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక ఆపరేషన్లు, ఎన్ కార్డ్ మీటింగ్‌లు కూడా సమగ్రంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. “డ్రగ్స్ అనేది సమాజానికి అంటుకునే మహమ్మారి. దీనిని పూర్తిగా తరిమికొట్టాలి. ఎవరికి సమాచారం ఉన్నా 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే తెలియజేయాలి” అని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు “డ్రగ్స్ వద్దు బ్రో” అనే సందేశాన్ని గ్రహించి, పెద్ద ఎత్తున సమాజంలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

విజయవాడ డీసీపీ సరిత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థలో ప్రత్యేకంగా ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈగల్ ఆధ్వర్యంలో “డ్రగ్స్ వద్దు బ్రో” నినాదంతో గంజాయి సాగు, సరఫరాను పూర్తిగా నిర్మూలించే దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుండడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తూఈగల్ క్లబ్స్ ద్వారా చైతన్యం పెంచి, తమ తోటి విద్యార్థులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉంచే బాధ్యత అందరికీ ఉందని చెప్పారు. ఇటీవలి కాలంలో మెతాంఫెటమైన్ వంటి ప్రమాదకర మాదకపదార్థాలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై పిట్ ఎన్ డిపి ఎస్‌చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ కారణంగా కుటుంబాలు నాశనం అవుతాయని, చివరికి దేశం కూడా బలహీనపడుతుందని హెచ్చరించారు. ర్యాలీ విజయవంతంగా 10 కిలోమీటర్ల దూరం నిర్వహించగా రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, సైకిల్ క్లబ్, స్కూల్/కాలేజ్ విద్యార్థులు, పార్కర్ యూత్ ఎంపవవరింగ్ టీమ్, సీమస్ డీ-అడిక్షన్ సెంటర్, విద్యార్థులు, ప్రజలు, ఏపీఎస్‌పి, ఎస్‌పిఎఫ్, స్థానిక పోలీసులు పెద్ద సంఖ్య లో పాల్గొని “డ్రగ్స్ వద్దు బ్రో” అనే నినాదాలతో విజయవంతం చేసినారు. చివరగా పలు ప్రదేశాలకు సైకిల్ ర్యాలి గా వెళ్ళి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.

## 8 గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గుడ్లవల్లేరు నవంబరు 23 మేజర్ న్యూస్:** మండలంలో విద్యుత్ సరఫరాకు వివిధ గ్రామాల్లో అంతరాయం ఏర్పడనుంది. సోమవారం ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు వడ్లమన్నాడు, వేమవరం, ఉలవలపూడి, రెడ్డిపాలెం, భీమునిగుంట, గాదేపూడిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.బి.శ్రీనివాసరరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. అలాగే సోమవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు డోకిపర్రు, లంకాదొడ్డిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని చెప్పారు. ఈ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల పనులకు సంబంధించిన ఈ విద్యుత్ అంతరాయానికి గృహ, వాణిజ్య వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నేడు మాజేరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మాజేరు సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 10గంటల నుంచీ 12గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ సబ్డివిజన్ డీఈ పులి శివనాగేశ్వరరావు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో బే ఎక్స్‌టెన్షన్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామనీ, వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో మొత్తం 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి

**విజయవాడ, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో ఎన్‌టీఆర్ జిల్లాలో మొత్తం 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో సుమారు 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం, జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 150 రైతు సేవా కేంద్రాల ద్వారా నేరుగా రైతుల నుండి మద్దతు ధర వద్ద కొనుగోలు చేయనుంది., అధనముగా 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయటకు కూడా పౌర సరఫరాల ప్రధాన కార్యాలయం వారు సిద్ధముగా ఉన్నారు. జిల్లాలో100 శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తి చేశారు. రైతు సేవా కేంద్రాలు అక్టోబర్ 17వ తేదీ నుండి ప్యాడీ కొనుగోలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ధాన్యం సంచుల సరఫరా చర్యల్లో భాగంగా, తిరువూరు డివిజన్‌లో 6,48,600 సంచులు, విజయవాడ డివిజన్‌లో 2,79,200 సంచులు, నందిగామ డివిజన్‌లో 1,40,000 సంచులు, మొత్తంగా 10,67,800 గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచడం అయినది. రైతులు తమ ధాన్యాన్ని సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి విక్రయించి, మద్దతు ధర సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే, ధాన్యం తేమ ప్రమాణాలు పాటించేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 1179 జిపిఎస్ కలిగిన వాహనములు కూడా ధాన్యము రవాణాకు అందుబాటులో ఉన్నవి. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యమును, 72 ధాన్యము కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగినది. అందులో తిరువూరు డివిజన్‌లో 42 ఆర్. ఎస్. కే లా ద్వారా. నందిగామలో 16 ఆర్. ఎస్. కే లా ద్వారా, విజయవాడలో 16 ఆర్. ఎస్. కే లా ద్వారా కొనుగోలు చేయడం అయినది. ప్రతికూల పరిస్థితిలో కూడా రైతులు ఎటువంటి ఇబ్బంది లేకుండా దైర్యముగా కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి కనీస మద్దతు ధర అందే విధముగా వారి యొక్క ధాన్యమును విక్రయించుకోగలరు., 1700 తార్పాలీన్ లను కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం అయినది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద యం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరి ష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడా నికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్ర మం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నా రు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన దిగా కలెక్టర్ కోరారు.

# అంతరిక్ష విజ్ఞాన వీచిక.. స్పేస్ ఆన్ వీల్స్

## విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ బ్యూరో, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ విజయవంతంగా ముందుకు సాగుతోం దని.. నగర విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ ప్రదర్శనను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భారతదేశ తొలి ఉపగ్రహ వాహక నౌక నుంచి తాజాగా ఇస్రో ప్రయోగాల వరకు, లాంచ్వ్యాడ్లు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర విషయాలపై పరిజ్ఞా నాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయన్నారు. వివిధ నమూనాలను చూడటం, వాటి విషయాలను తెలుసుకోవడం ద్వారా అంతరిక్ష విజ్ఞాన వికాసానికి వీలవుతుందన్నారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు అంతరిక్ష రంగంపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు వస్తున్న విద్యార్థులకు కిరణ్.. భారత అంతరిక్ష విజయయాత్ర గురించి క్షుణ్ణంగా వివరిస్తున్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్

## టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం వరకు చేరవేయడంలో ప్రజా దర్బార్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 17డివిజన్ రాణిగారితోటలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ వినతులు, పిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే వేదికగా ఈ ప్రజా దర్బార్ కొనసాగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నిజంగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులను స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేస్తున్నారని వివరించారు. ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నిర్మొహమాటంగా చెప్పాలని గద్దె క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గద్దె క్రాంతి కుమార్ ఓపికగా వింటూ ఒక్కొకరి వద్ద నుంచి వివరాలు తెలుసుకున్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్. ఓ.సి అందజేత**

18వ డివిజన్ రాణిగారితోటకు చెందిన దురిబేసుల బాదుల్లాకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1,75,000/- ఎల్‌ఓసి పత్రాన్ని గద్దె క్రాంతి కుమార్ అందజేశారు. పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు రాయ రంగమ్మ, సిద్దెం నాగేంద్ర రెడ్డి, మొకర ఆదిబాబు, మొకర రమణ, దైదామహేష్, మొకర రంగ మహాలక్ష్మి, షేక్ అమీనా, నూర్భాషా కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది చంద్రబాబు మాత్రమే..

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ మచిలీపట్నంలో ఇటీవల బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు రాష్ట్ర డైరెక్టర్ అయిన పి. వి. ఫణి కుమార్ ను అభినందించి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు అందిస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు వస్తున్న మీకోసం పాదయాత్రలో బ్రాహ్మణులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎక్కడా లేని విధంగా నిరుపేద బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధి కోసం మన రాష్ట్రంలో తొలిసారిగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు ఏ విధంగా అండగా ఉన్నారో గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు అనేక పథకాలు అందజేయడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద బ్రాహ్మణులను పట్టించుకోలేదని, బ్రాహ్మణుల ఉసురు తగిలి వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయింది అన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాహ్మణులకు పెద్దపీట వేసేలా రాజకీయంగా కూడా బ్రాహ్మణులను ప్రోత్సహిస్తున్నారు అన్నారు. ప్రతి దేవాలయ కమిటీలోను రాష్ట్రంలో అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణుడికి సముచిత స్థానం కల్పించి దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. అలాగే పార్టీ కమిటీలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బ్రాహ్మణులకు టిక్కెట్లు ఇచ్చి సముచిత స్థానం ఇచ్చే పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్చకుల జీతాలు పెంచి అర్చకులకు కూడా అండగా నిలబడటం జరిగింది అన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు సహాయ సహకారాలు అందించడంలో బాధ్యతగా పనిచేయాలని ఫణి కుమార్ కు బూరగడ్డ వేదవ్యాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్‌తో పాటుగా బ్రాహ్మణ సంఘం నాయకులు, లక్కా వజ్జుల రామకృష్ణ, తంగిరాల మిథున వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



## హంసలదీవి బీచ్ వద్ద పర్యాటకుల కేరింతలు

**కోడూరు మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రమైన హంసలదీవి బీచ్ వద్ద పర్యాటకులు ఆదివారం సరదాగా కేరింతలు కొడుతూ గడిపారు. సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది పర్యాటకులు కుటుంబ సమేతంగా వచ్చి సముద్ర తీరంలో స్నానాలు చేశారు. అనంతరం హంసలదీవి శ్రీ రుక్మిణి సత్యభామ వేణు గోపాల స్వామి వారిని దర్శించి పర్యాటకులు తిరుగు ప్రయాణం అయ్యారు.

## గోశాల శంకుస్థాపనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పెడన, మేజర్ న్యూస్ :** ఈనెల 27న గురువారం లోపాముద్ర గోశాల శంకుస్థాపన సందర్భంగా ఆ యొక్క కార్యక్రమానికి విచ్చేయాలని స్థానిక ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించామని హిందూ బంధువుల ఐక్యవేదిక సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను శాసనసభ్యులు ఇంటి వద్దకు వెళ్లి సభ్యులు అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయ సమీపాన నిర్మాణం చేపట్టనున్నామని చెబుతూ,కంచి కామకోటి మూలమ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు మన గోశాలకు లోపాముద్ర గోశాల అని నామకరణం చేసి యున్నారని తెలిపారు. కావున భక్తులు,హిందూ బంధువులు భారీ సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని గోమాత ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక బంధువులు తదితరులు ఉన్నారు.

## కోటి సంతకాల సేకరణ...



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆదేశానుసారంగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నల్ల మోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈరోజు మొదలు పెట్టడం జరిగింది. కూట మి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నల్లమోతు చంద్రశేఖర్,పార్టీ కార్యకర్తలు, కొడాలి భరత్, దొండపాటి షద్రక్, నందేటి చినబాబు, రమేష్,సొంగ బాబి, కొడాలి ప్రవీణ్, చెబోయిన కిషోర్ వీర్ల సాంబ, పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999